Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

| మంగళవారం TUESDAY | 02.06.2026 | నల్గొండ NALGONDA | సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 256 | పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- | ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah |
|---|---|---|---|---|---|




### తెలంగాణ ఏర్పాటును పవన్...

# తీవ్రంగా వ్యతిరేకించారు

- హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం..
- క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!
- హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'
- తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారన్న పొన్నం
- హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న



**హైదరాబాద్, జూన్, 2 (సూర్యసేన ప్రతినిధి):** హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డి మాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్‌తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్దబహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నిం చారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతా యి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు.

ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పం దం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.

### గుడిసెలు ఉండొద్దు..

# ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు



కొమురంభీం ఆసిఫాబాద్, జూన్, 2 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కొలాం కొతారి గ్రామ పంచాయతీలోని కొత్తగూడ గ్రామంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మీ, గ్రామ సర్పంచ్ మడావి సంపాబాయిలతో కలిసి సీఎం ప్రారంభించారు.

# ఎల్‌నినోను ఎదుర్కొందాం...

**హైదరాబాద్, జూన్, 2 (సూర్యసేన ప్రతినిధి):** ఎల్‌నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ శాఖ పేర్కొన్నందున కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా జలాలు దక్కేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సిఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు ఉన్నందున అంతరాష్ట్ర జలాల్లో ప్రొరేటా ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆ యా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలని సిఎం నీ టిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జల విద్యుత్ ఉత్పత్తికే మహారాష్ట్ర వినియోగిస్తోందని ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ మనం సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సిఎస్ రామకృష్ణారావును సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గోదావరి నది నుంచి ఏటా వేల టిఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని అయితే, ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలన్న దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులకు



సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సిఎం ఆదేశించారు.

2వ పేజీ లో...




## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు



2వ పేజీ లో...

### ఫోన్ ట్యాపింగ్ కేసు: సిట్ ముందు హాజరైన

# ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..




- బీఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లను ట్యాప్ చేశారంటూ గతంలో ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ఫిర్యాదు..
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వీరి నుంచి వివరాలు సేకరించిన సిట్
- వీరి ఫోన్ల ట్యాపింగ్ కు సంబంధించి ఇప్పటికే అధికారులు ఆధారాలు సేకరించినట్టు సమాచారం..


**హైదరాబాద్,జూన్,1 :** తెలంగాణ ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్), జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక విచారణ బృందం (సిట్) ముందు విచారణకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లు అక్రమంగా ట్యాపింగ్‌కు గురయ్యాయని ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా స్పందించిన సిట్ అధికారులు... సెక్షన్ 160 సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వారిని పిలిపించి వివరాలను సేకరించారు.

ఎన్నికల సమయంలో ఈ ఇద్దరు నేతల ఫోన్ నంబర్లు ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ అధికారులు ఇప్పటికే సాంకేతిక ఆధారాలను సేకరించినట్లు సమాచారం. వీరు చేసిన ఆరోపణలకు ప్రాతిపదిక ఏమిటి, వారి వద్ద ఉన్న ఆధారాలు, నిఘాకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించడంపైనే ప్రస్తుత విచారణలో అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. గతంలో జారీ చేసిన నోటీసులకు అనివార్య కారణాల వల్ల ఎమ్మెల్యేలు హాజరుకాలేకపోవడంతో, సిట్ మరోసారి తాజా నోటీసులు ఇచ్చి పిలిపించింది. ఈ విచారణ సందర్భంగా అధికారులు సేకరించిన సాక్ష్యాలను వారి ముందుంచి, వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేసిందంటూ ప్రతిపక్ష నేతలు ఆరోపించడంతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ఒక పెద్ద సంచలనంగా మారింది.

### సుప్రీంకోర్టుకు ఐదుగురు...

# కొత్త న్యాయమూర్తుల నియామకం

- నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదికి పదోన్నతి
- సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం
- 'ఎక్స్' వేదికగా నియామకాలను ప్రకటించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి
- పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఇటీవల పెంచిన జడ్జీల సంఖ్య



**న్యూఢిల్లీ,జూన్,1:** సర్వోన్నత న్యాయస్థానానికి ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలంటూ కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం సోమవారం ఆమోదముద్ర వేసింది. ఈనియామకాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) ప్రకారం ఈ నియామకాలు జరిగాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మే 22,27 తేదీల్లో జరిగిన సమావేశాల్లో సుప్రీం కోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను పదోన్నతి కోసం కేంద్రానికి సిఫార్సు చేసింది. కొత్తగా నియమితులైన వారిలో పంజాబ్, హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్‌షీల్ నాగు, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూకశ్మీర్,లడఖ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరుణ్‌పల్లి ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ వి. మోహనను కూడా నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు.

దేశవ్యాప్తంగా పెండింగ్ లోఉన్నకేసులను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఇటీవల కేంద్ర ప్రభు త్వం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచుతూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో తాజా నియామకాలకు ప్రాధాన్యత ఏర్పడింది. కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు వివిధ హైకోర్టులలో విశేష అనుభవం ఉంది.

జస్టిస్ నాగు 2011 నుంచి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ సచ్‌దేవా, జస్టిస్ పల్లి 2013 నుంచి న్యాయమూర్తులుగా సేవలందిస్తున్నారు. సీనియర్ అడ్వకేట్ మోహన సుప్రీంకోర్టులో రాజ్యాంగ, సివిల్, సర్వీస్ సంబంధిత కేసుల వాదనలో నిపుణురాలిగా పేరుగాంచారు.

# ఎల్‌నినోను ఎదుర్కొందాం...

**1వ పేజీ తరువాయి**

రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సిఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలో కడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సిఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సిఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని సిఎం తెలిపారు. టివి ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు

**1వ పేజీ తరువాయి**

**న్యూఢిల్లీ, జూన్, 2 (సూర్యసేన ప్రతినిధి):** దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టుకు సోమవారం ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించారు. వీరు బాధ్యతలు స్వీకరించిన తర్వాత సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కు చేరనుంది. ఇది ఇటీవల పెంచిన సంఖ్య అయిన 38కు కేవలం ఒక పోస్టు మాత్రమే తక్కువ. కేంద్ర న్యాయశాఖ పరిధిలోని న్యాయ విభాగం సోమవారం ఉదయం జారీ చేసిన ప్రత్యేక నోటిఫికేషన్ల ద్వారా ఈ నియామకాలను ప్రకటించింది. సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందినవారు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన వారిలో సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది వెంకిట సుబ్రమణి మోహన, శ్రీ చంద్రశేఖర్, శీల్ నగు, సంజీవ్ సచ్‌దేవా, అరుణ్ పల్లి ఉన్నారు. వీరు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన అనంతరం సుప్రీంకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉంటారు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి సుప్రీంకోర్టు మంజూరైన న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కు పెంచింది. ఇందులో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కూడా ఉంటారు. న్యాయమూర్తుల సంఖ్య పెంచకముందే సుప్రీంకోర్టులో రెండు ఖాళీలు ఉండేవి. కొత్త ఆర్డినెన్స్‌తో అదనంగా నాలుగు పోస్టులు సృష్టించబడటంతో మొత్తం ఆరు ఖాళీలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఐదుగురు న్యాయమూర్తుల నియామకంతో ఒకే ఒక ఖాళీ మాత్రమే మిగిలి ఉంది. ఈ ఐదుగురు పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం మే 27న కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కేవలం నాలుగు రోజుల్లోనే కేంద్రం ఆ సిఫారసులను ఆమోదించి నియామక ప్రక్రియను పూర్తి చేసింది. సుప్రీంకోర్టులో పెరుగుతున్న కేసుల సంఖ్య, పెండింగ్ వ్యాజ్యాలను వేగంగా పరిష్కరించాల్సిన అవసరం నేపథ్యంలో న్యాయమూర్తుల సంఖ్య పెంపు కీలక చర్యగా భావిస్తున్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం..... డిఎస్పి ప్రసన్నకుమార్

**సూర్యాపేట టౌన్, జూన్ 01 (సూర్య సేన) :** సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు.

సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపినారు.




# పటేల్ రమేష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మునిసిపల్ చైర్పర్సన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు

**జూన్ 01 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తదితరులు ఉన్నారు




# వధిపట్ల ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించండి



**నల్గొండ, జూన్ 01 (సూర్య సేన) :** వదిపట్ల ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వదిపట్ల గ్రామ సర్పంచి శ్రీనయ్య యాదవ్ కలెక్టర్ కు వినతిని అందజేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మరియు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ మరియు గేటు, విద్యార్థులకు డైనింగ్ హాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు.



గ్రామ పంచాయతి కార్యాలయం, వద్దిపట్ల
మం॥ పి.ఏ.పల్లి, జి॥ నల్లగొండ, తెలంగాణ.

సర్పంచ్
రాయనబోయిన శ్రీనయ్య యాదవ్

సెల్ : 9908877637
6301039070

తేది.1-6-2026

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ నల్లగొండ గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా !

...య్యా !

విషయం : వద్దిపట్ల గ్రామపంచాయతీ నందు గల పాఠశాలలకు ప్రహరిగోడ, గేటు మరియు మరుగుదొడ్లు నిర్మించుట మరియు డైనింగ్ హాల్ మరమ్మత్తులు చేసి విద్యార్థులకు కేటాయించుట గురించి విన్నపము

* * *

పై విషయానుసారం నేను అనగా రాయనబోయిన శ్రీనయ్య యాదవ్ - వద్దిపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్, మం: పి.ఏ.పల్లి, నల్లగొండ జిల్లా తమరికి మనవి చేయునది మా గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల (MPPS) కలదు. అట్టి ... ప్రహరిగోడ, గేటు కూడా లేకపోవడంతో కొందరు వ్యక్తులకు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ప్రహరిగోడ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) యందు చుట్టూ ప్రహరిగోడ మరియు సరైన వసతులు మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మరియు విద్యార్థులు వర్షాలు పడినప్పుడు భోజనాలు చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నందున మా పాఠశాల ప్రాంగణంలో ఉన్న బిసిఎల్‌బిసి గోదామును మరమ్మత్తులు చేసి, డైనింగ్ హాల్‌కు కేటాయించగలరు.

కావున తమరు ఇట్టి విషయంపై విచారణ జరిపి, మా గ్రామపంచాయతీ నందు గల పాఠశాలలకు కావాల్సిన వసతులు వెంటనే కల్పించగలరని కోరుతున్నాము.

కృతజ్ఞతలతో..

ఇట్లు
తమ విధేయులు
R. Srinaiah
(రాయనబోయిన శ్రీనయ్య యాదవ్)
వద్దిపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్

01 JUN 2026
నల్లగొండ

# ఆవిష్కరణలపై దృష్టి సారించాలి...

**ముంబై,జూన్ 01 (సూర్య సేన) :** ప్రపంచ దేశాలకు జనరిక్ ఔషధాల సరఫరాలో అగ్రగామిగా ఉన్న భారత్, 2030 నాటికి బయోలాజిక్స్, బయోసిమిలర్స్ విభాగాల్లో భారీ మార్పులు చూడబోతోందని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ సహ-ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ ప్రసాద్ అన్నారు. బయో-ఆసియా 2026 సదస్సులో భాగంగా 'ఫ్యూచర్ ఆఫ్ ఫార్మా, బయోటెక్' అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఉత్పత్తులు- సేవల రంగం అనూహ్యంగా వృద్ధి చెందే అవకాశాలున్నాయని వివరించారు. ప్రపంచ స్థాయి కంపెనీలు ఇప్పుడు భారత్‌ను తమ ప్రధాన తయారీ కేంద్రంగానే కాకుండా, పరిశోధన-అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కోసమూ చూస్తున్నాయని తెలిపారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ల ద్వారా భారత కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా కీలకపాత్ర పోషిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉత్పత్తులు- సేవల రంగం అనూహ్యంగా వృద్ధి చెందే అవకాశాలున్నాయని వివరించారు. ప్రపంచ స్థాయి కంపెనీలు ఇప్పుడు భారత్‌ను తమ ప్రధాన తయారీ కేంద్రంగానే కాకుండా, పరిశోధన-అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కోసమూ చూస్తున్నాయని తెలిపారు. ఈ దశలో వివిధ కంపెనీల మధ్య అర్థవంతమైన భాగస్వామ్యాలు అవసరమని సూచించారు. మనం జనరిక్ రంగంలో బలంగా ఉంటూనే, వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా ఆవిష్కరణలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. చైనా తరహాలో వేగంగా ఉత్పత్తిని పెంచాలన్నారు.

# కోడింగ్ కంటే ఏఐతో పనిచేయించడం ముఖ్యం




**ముంబై,జూన్ 01 (సూర్య సేన) :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ గ్రామర్‌ను తిరిగి రాస్తోంది, ఇకపై టెక్ నిపుణులకు కోడ్స్ రాయడం అంత ముఖ్యమైన పని కాదని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని అన్నారు. మంగళవారం బెంగళూరులో జరిగిన ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఇంటర్నెట్ నుంచి స్మార్ట్‌ఫోన్‌లకు గతంలో జరిగిన ఏ సాంకేతిక మార్పు కూడా ఇంత వేగంగా జరగలేదు. వాటి కంటే వేగంగా ఏఐని అలవాటు చేసుకుంటున్నారని, వ్యాపారాల నిర్వహణను పూర్తిస్థాయి మార్చేందుకు ఏఐ సిద్ధంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కోడ్స్ రాయడం అంత ముఖ్యం కాకపోవచ్చు, ఏఐతో పని చేయించడం, టూల్స్‌ను వాడి వ్యాపారాభివృద్ధిని సాధించడమే అత్యంత ప్రధానం.

# ప్రపంచ వ్యాప్తంగా యూట్యూబ్ డౌన్....




**ముంబై,జూన్ 01 (సూర్య సేన) :** ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ అయిన యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. ఎక్స్ (ట్విట్టర్)లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ఫిబ్రవరి 17 సాయంత్రం యూట్యూబ్ చరిత్రలోనే ఇది అతిపెద్ద ఔటేజ్ అని చెబుతున్నారు. దీనిపై యూజర్స్ పలు సోషల్ మీడియా వేదికల్లో పోస్టులు పెడుతున్నారు. డౌన్ డిటెక్టర్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 3 లక్షలకు పైగా యూజర్లు తమ సమస్యను రిపోర్ట్ చేశారు. ఒక్క అమెరికాలోనే 2.4 నుండి 3.2 లక్షల వరకు ఫిర్యాదులు వచ్చాయి. యూట్యూబ్ ఓపెన్ అవకుండా "హానీఎవబిష్త్రతినిణ లివనిబి లితీనీనిణ" అనే ఎర్రర్ మెసేజ్ చూపించిందని పేర్కొన్నారు. యాప్ మరియు వెబ్‌సైట్ లోడ్ కాకపోవడం, వీడియోలు ప్లే అవకపోవడం వంటి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇండియా, జపాన్, కెనడా, బ్రెజిల్ వంటి అనేక దేశాల్లో ఈ ఇష్యూస్ కనిపించాయి. దీనిపై స్పందించిన యూట్యూబ్.. సమస్య ఏమిటో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం అని మాత్రమే తెలిపింది. కాగా రాయిటర్స్, టెక్ రీడర్స్ వంటి అంతర్జాతీయ మీడియా దీనిని సాధారణ టెక్నికల్ గ్లిచ్ గా అభివర్ణించాయి. ఇందులో ఎలాంటి హ్యాకర్స్ కుట్ర లేదని తెలిపాయి. అదే విధంగా ఫిబ్రవరి 16న ఎక్స్ కూడా కొన్ని గంటల పాటు ఔటేజ్ కి గురైంది. నమోదైంది. 2 గంటల పాటు ఫీడ్ రిఫ్రెష్ కాకపోవడం, లాగిన్ సమస్యలు, యాప్ లోడ్ అవకపోవడం వంటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. పీక్ అవర్ లో 40,000కు పైగా రిపోర్టులు నమోదయ్యాయి.

కాగా దీనిపై 'ఎక్స్' కూడా అధికారికంగా స్పష్టమైన కారణం చెప్పలేదు. అయితే ఈ రెండు సందర్భాల్లోనూ హ్యాకింగ్ గాని డేటా బ్రీచ్ జరిగినట్లు ఎలాంటి ఆధారాలు లేవు. పెద్ద ప్లాట్‌ఫామ్స్‌కి ట్రాఫిక్ పెరగడం, సర్వర్ మెయింటెనెన్స్, క్లౌడ్ సర్వీస్ సమస్యలు, నెట్‌వర్క్ లోపాలు వంటి కారణాల వల్ల అప్పుడప్పుడూ ఇలాంటి ఔటేజెస్ రావడం సాధారణమని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ హ్యాకింగ్ జరిగితే డేటా లీక్, అకౌంట్ సస్పెన్షన్, సెక్యూరిటీ అలర్ట్స్ కనిపిస్తాయి. యూట్యూబ్, ఎక్స్ ఔటేజ్ లో అలాంటివేవీ కనబడక పోవడంతో ఇవి సాధారణ సాంకేతిక లోపాలే అని చెప్పవచ్చు. యూట్యూబ్ ఓపెన్ అవకుండా "హానీఎవబిష్త్రతినిణ లివనిబి లితీనీనిణ" అనే ఎర్రర్ మెసేజ్ చూపించిందని పేర్కొన్నారు.

# భారతీయ స్టాక్ మార్కెట్లు భారీగా పతనం....




**ముంబై,జూన్ 01 (సూర్య సేన) :** భారతీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీగా పతనమయ్యాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన ట్రేడింగ్ చివరికి అమ్మకాల ఒత్తిడి కారణంగా భారీనష్టాల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 1,092.06 పాయింట్లు (1.44 శాతం) నష్టపోయి 74,775.74 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 76,220.02 పాయింట్ల గరిష్టాన్ని తాకినప్పటికీ చివరికి నష్టాల్లో ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 359.40 పాయింట్లు (1.50 శాతం) నష్టపోయి 23,547.75 వద్ద ముగిసింది. దేశంలో ఇన్వెస్టర్ల సంపద ఈ ఒక్కరోజే దాదాపు రూ.5 లక్షల కోట్లు నష్టపోయింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో రుతుపవనాల రాక ఆలస్యం కానుందనే వార్తలు, అమెరికా--ఇరాన్ మధ్య శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడం మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలు. దేశంలో రుతపవనాలు ఆలస్యమైతే వర్షాలు సరిగ్గా కురవవు. దీనివల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం మార్కెట్‌ను దెబ్బతీసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభాలు చవిచూడగా, మిగతా షేర్లు భారీగా నష్టపోయాయి. వాటిలో మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ఎక్కువగా నష్టాలు చవిచూశాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారక విలువ 95.05గా ఉంది.

ంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల ధర 91.40 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర 4530 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ ఒక్కరోజే దాదాపు రూ.5 లక్షల కోట్లు నష్టపోయింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో రుతుపవనాల రాక ఆలస్యం కానుందనే వార్తలు, అమెరికా--ఇరాన్ మధ్య శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడం మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలు.

# డేంజర్ జోన్‌లో ఎకానమీ.. మోదీ పిలుపు దేనికి సంకేతం?



**ముంబై,జూన్ 01 (సూర్య సేన) :** భగ్గుమంటున్న పెట్రో, నిత్యావసరాల ధరలు పడకేసిన తయారీ, ఇతర కీలక రంగాల ప్రగతి భగ్గుమంటున్న పెట్రో, నిత్యావసరాల ధరలు పడకేసిన తయారీ, ఇతర కీలక రంగాల ప్రగతి మోదీ పొదుపు పిలుపు దేనికి సంకేతం! ఆర్థిక సంక్షోభం తప్పదా..! నిపుణుల మాటేంటి? భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయా? మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల ప్రభావంతో సంక్షోభం ముంగిట దేశం మోకరిల్లిందా? ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు.. తదనంతర నిర్ణయాలు ఏం సంకేతాలనిస్తున్నాయి? అంకం సంతోష్ : దేశ ఆర్థిక వ్యవస్థ డేంజర్ జోన్‌లో పడిందా? ఆ విషయం గ్రహించే ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పొదుపు పిలుపునిచ్చారా? అంటే అవుననే అభిప్రాయాలే వ్యక్తమవుతున్నాయిప్పుడు. వాస్తవ పరిస్థితులూ అందుకు అద్దం పడుతుండటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో అధికారికంగా ప్రకటించిన హోల్‌సేల్, రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు కావచ్చు.. గత నెలకుగాను విడుదలైన ప్రభుత్వ ఆర్థిక నివేదికైనాసరే.. ఇటీవల తీసుకున్న సుంకాల పెంపు, పెట్రో ధరల వడ్డన నిర్ణయాలుగానీ అన్నీ సంక్షోభం ముంగిట ఉన్నామనే స్పష్టం చేస్తున్నాయి మరి. నిజానికి పశ్చిమాసియా సంక్షోభంతో భారత ఆర్థిక వ్యవస్థ ఢీలా పడిందని చెప్పుకొస్తున్నా.. అంతకుముందు నుంచే బలహీనపడిందని, దానికి మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు తోడయ్యాయన్న అభిప్రాయాలు మెజారిటీ ఆర్థిక నిపుణుల విశ్లేషణగా ఉండటం ఒకింత కలవరపెడుతున్నది. ముడి చమురుతో తంటా పశ్చిమాసియా యుద్ధం.. కేవలం గల్ఫ్ దేశాలనేగాక, యావత్తు ప్రపంచ ఆర్థిక వ్యవస్థనే ప్రభావితం చేస్తున్నది. 3 నెలలుగా సాగుతున్న ఈ పోరు.. ఇప్పుడప్పుడే తగ్గేటట్టు కనిపించట్లేదు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు విజృంభిస్తున్నాయి. ఆ ప్రభావం భారత్‌లోనూ కనిపిస్తున్నది. మే 15 నుంచి 11 రోజుల్లో నాలుగుసార్లు ఇంధన రేట్లను చమురు మార్కెటింగ్ సంస్థలు పెంచాయి. బంకుల్లో లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు రూ.8 చొప్పున పెరిగాయి. ఇక సీఎన్‌జీ ధర రూ.4, ఎల్పీజీ రేటు రూ.60 పెరిగాయి.

# మనిషి ప్రకృతి కంటే భిన్నమైన వాడు కాదు...

**– హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్**

**రంగారెడ్డి, జూన్ 01 (సూర్య సేన) :** మానవుడు ప్రకృతి కంటే భిన్నమైన వాడు కాదు అని చెట్టు శ్వాస విడిస్తే మనం శ్వాస తీసుకోగలమని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నది ప్రవహిస్తేనే మన రక్తం ప్రవహిస్తుందని ప్రకృతి మనిషిని ఎన్నడూ వెలివేయలేదని, మనం ఎంతగా గాయపరిచిన వసంతం రాగానే చెట్లు మళ్లీ పూలు పూస్తూనే ఉంటాయని, అన్నారు. ఈ అపారమైన కరణను అర్థం చేసుకున్నప్పుడే మనిషి తన అహాన్ని( ఇగో ) వీడి అస్తిత్వంలోకి మారుతాడని ఇప్పటికైనా సమాజం తన ఆర్థిక సూత్రాలను ప్రకృతి నియమాలకు అనుగుణంగా మార్చుకోవాలని కోరారు.



**– మన జీవితం అంతులేని పరుగు పందెం**

మనం జీవిస్తున్న ఆధునిక ప్రపంచం ఒక వింతైన అంతులేని పరుగు పందెం లో ఉందని అన్నారు. ఈ పరుగులో మనిషి పక్కన ఉన్న తోటి మనిషిని దాటి పోవాలని చూస్తున్నాడని, వీలైతే తనను సాకుతున్న ప్రకృతిని కూడా లొంగదీసుకోవాలని చూస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి సమాజం ప్రకృతి అనేది ఒక సజీవ గర్భమని అయితే అందులో జన్మించిన శిశువు మనిషి అని అన్నారు. ఆ శిశువులు కలిసి ఆడుకునే ఆటస్థలం సమాజం కానీ నేడు ఆ రాగం అపశృతిగా మారిందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రపంచవ్యాప్తంగా సభలు జరుగుతున్న చట్టాలు వస్తున్న కోట్లాది రూపాయల బడ్జెట్లో ఖర్చు అవుతున్న ఇవన్నీ భయం నుండి పుడితేనే తప్ప హృదయం నుండి కాదు అన్నారు. ఈ తరుణంలో ప్రముఖ తాత్వికుడు ఓషో చెప్పిన చిన్న సూత్రం మనం తీవ్రంగా ఆలోచింపజేస్తుంది అన్నారు. "మనం ప్రకృతిని రక్షించాల్సిన అవసరం లేదు ప్రకృతి ప్రేమలో పడితే చాలు మనం ప్రేమించే దానిని ఎప్పుడూ నాశనం చేయలేదు" అన్నారని అన్నారు.

**– భయం కాదు ప్రేమే మార్గం**

భయం కాదు ప్రేమే మార్గం ఈరోజు సమాజం పర్యావరణాన్ని కాపాడాలని మాట్లాడుతుంది ఎందుకు? అని ప్రశ్నించారు. అంటే రేపు గాలి దొరకదు నీరు దొరకదు మానవాళి అంతమైపోతుంది అనే భయం వల్ల అన్నారు. తాత్విక కోణంలో చూస్తే భయం ఎప్పుడూ తాత్కాలికమైనదే అన్నారు. భయం ఉన్నచోట స్వార్థం ఉంటుంది తప్ప సమర్పణం ఉండదని అన్నారు. ఓషో దృష్టిలో ప్రకృతి అంటే కేవలం ఓనర్ల కూర్పు కాదు భగవంతుడి భావ్య రూపం అన్నారు. మనిషి తన అహాన్ని ( ఇగో ను ) సంతృప్తి పరచడానికి ప్రకృతిని లోవర్ చేసుకోవాలని చూస్తున్నాడని ఒక పర్వతాన్ని చూసినప్పుడు ఒక తాత్వికుడు దాని అందాన్ని చూసి పరవశిస్తాడు కానీ ఆధునిక మనిషి దానిని పగలగొట్టి గ్రానైట్ రాయిగా ఎలా మార్చాలని లెక్కలేస్తాడని అన్నారు. ఒక అందమైన నదిని చూస్తే మైనింగ్ ఎలా చేయాలనే ఆలోచిస్తాడని ఒక చెట్టును చూసినప్పుడు దానిని కేవలం ఒక కలపలాగానో చూడడం మనిషి అహానికి నిదర్శనం అని పేర్కొన్నారు. అదే మనిషి ప్రకృతితో ప్రేమలో పడితే చెట్టులో దైవత్వాన్ని చూస్తాడని నదీ ప్రవాహంలో జీవన నాదాన్ని వింటాడని ఒక తల్లి తన బిడ్డను పెంచడానికి ఒక బాధ్యత లాగానే చట్టం చెబుతుందని చేయదని అన్నారు. ఆమెలో బిడ్డ పై ప్రేమ ఉంటుంది కాబట్టి ఎంత కష్టమైనా ఆ బిడ్డను సాకుతుంది అని పేర్కొన్నారు. ప్రకృతి పట్ల మనిషి సమాజానికి కావలసింది సరిగ్గా ఈ మాతృ దేవిఅంటారు.సమాజం అనేది ప్రకృతికి లోబడి ఉండవలసిన ఒక వ్యవస్థ అని అంటారు. ప్రకృతి మనిషికి స్వేచ్ఛనిస్తే సమాజం కట్టుబాట్లను ఇస్తుందని అయితే దురదృష్టవశాత్తు నేటి ఆధునిక సామాజిక పోకడ మనిషిని ఒక వినియోగదారునిగా ఒక యంత్రంగా మార్చేశాయని పేర్కొన్నారు. సహజ సిద్ధమైన గుణాలను సమాజం శైశవ దశను తుంచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చిన్న పిల్లవాడు వర్షం పడితే కాగితం పడవ చేస్తాడు మట్టిలో ఆడుకుంటాడు చెట్లను తాకుతాడు అది సహజ సిద్ధమైన గుణం కానీ సమాజం ( తల్లిదండ్రులు పాఠశాల ) ఏం చేస్తుంది మట్టి అంటుకుంటుంది దూరంగా..రా వర్షంలో తడిస్తే జలుబు చేస్తుంది జ్వరం వస్తుంది లోపలికి రా అంటూ వాడిని నాలుగు గోడల మధ్యన బంధించి కంప్యూటర్ స్క్రీన్ ల ముందు కూర్చోబెడుతుంది. ఇలాంటి ప్రకృతికి దూరమైన పిల్లలు రేపు పెద్దయ్యాక సమాజంలో యాంత్రిక జీవిగా మారి పోతున్నాడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ప్రకృతి ( చెట్టు నీడస్వచ్ఛమైన గాలి ) సాక్షిగా సమాజం ( గ్రామస్తులు) కూర్చొని మనిషి తన కష్టసుఖాలు పంచుకునే వారు ఎక్కడ మానసిక ఒత్తిడి అనే పదానికి అర్థం లేదు అన్నారు.కానీ నగరాలలో వందల అడుగుల ఎత్తున కాంక్రీట్ అపార్ట్మెంట్లు వచ్చాయని మనిషి ఏసీ గదిలో ఉంటాడు ఏసీ కార్లలో తిరుగుతాడు ఏసీ ఆఫీసులలను పనిచేస్తాడని అన్నారు .ఇదే పరిస్థితిలో పక్క ప్లాట్ లో ఎవరు ఉంటున్నారో తెలియని శూన్యత ప్రకృతి లేని కృత్రిమత్వం ఏర్పడుతుందని, ఫలితంగా మనిషి మానసికంగా కుప్పకూలిపోతున్నాడని సైక్రియాటిస్టుల దగ్గరకు వెళితే ఆధునిక మానవులకు ఓషో ఇచ్చే చికిత్స ఏమిటంటే కాసేపు చెప్పులు విప్పి పచ్చ గడ్డి పైన అడుగు ఒక చెట్టును గట్టిగా కౌగిలించుకో నీ ఒంటరితనం మాయమైపోతుంది ఎందుకంటే ప్రకృతి మనకు సహనం నేర్పితే సమాజం మనకు సహజీవనం అంటారు శ్రీనివాస్. ఇప్పుడు మనం ఒక చారిత్రాత్మక జంక్షన్లో నిలుచున్నాం కృత్రిమ మేధస్సు ( ఏఐ ) అంతరిక్ష యాత్రలు టెక్నాలజీ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ కాలంలో రోజంతా స్క్రీన్ లతో మాట్లాడుతున్న మనిషి కాసేపు పక్కన తోటి మనుషుతో చుట్టూ ఉన్న ప్రకృతితో మాట్లాడడం నేర్చుకోవాలి తన కాళ్ళ కింద ఉన్న నేలను చుట్టూ ఉన్న సమాజాన్ని విస్మరిస్తే ఆ విజయాలకు అర్థం లేదు అందుకే ప్రకృతి ప్రేమలో పడాలి అనేది ఒక తాత్కాలిక నినాదం కాదు ఇప్పటికైనా సమాజం తన ఆర్థిక అసమానతలను ప్రకృతి నియమాలకు అనుగుణంగా మార్చుకోవాలి అన్నారు. మనిషి తన హృదయ కవాటాలను తెరచి ప్రకృతిని ఆలింగణం చేసుకోవాలి ప్రకృతి నిశ్శబ్ద సంగీతాన్ని వింటూ సమాజాన్ని గౌరవిస్తూ సహజీవనం సాగించిన రోజే ఈ భూమిపై మానవ ఉనికి నిజమైన సార్థకత పరమార్థం లభిస్తాయని శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంతింటి కళ నెరవేరుతుంది..

**– పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**– ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం....**

**సూర్యాపేట టౌన్, జూన్ 01 (సూర్య సేన) :** ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్రావు మండల పార్టీ అధ్యక్షుడు లికోతి గోపాల్ రెడ్డ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిదండి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు. సోమవారం సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో



**ఇందిరమ్మ లబ్ది దారులు:–** చేగోని సులోచన అంజయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తుచేశారు. ప్రతీ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది.



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని సర్వోత్తమ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాద ఉపేంద్ర యాదగిరి, ఉప సర్పంచ్ ఇరుగు విజిత, గ్రామ శాఖ అధ్యక్షుడు గొడదటి వెంకన్న, మాజీ సర్పంచ్ మాద లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, కేసారం సర్పంచ్ రేఖ రమణ సతీష్, జాతోత్ తండ సర్పంచ్ నగేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలి ఆనంతరెడ్డి నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, పడిదల రవి, నరేందర్ నాయుడు, నారాయణ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్‌లో రూ.50 లక్షలతో 372 సీసీ కెమెరాలు ప్రారంభం

**– పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం..**

**– శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్నగర్ ప్రతినిధి, జూన్ 01 (సూర్య సేన) :** ప్రజల భద్రత, నేరాల నియంత్రణకు సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నామని, పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛ కల్పించామని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 372 సీసీటీవీ కెమెరాలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. హుజూర్నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి మండలాల పరిధిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హుజూర్నగర్ సర్కిల్ కార్యాలయంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు భద్రత కల్పించడం, నేరాలను అరికట్టడంలో జిల్లా పోలీసుల కృషి ప్రశంసనీయమన్నారు. తప్పు చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. సాంకేతిక వినియోగంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ముందంజలో ఉన్నారని, విశ్రాంతి లేకుండా ప్రజల రక్షణ కోసం పోలీసులు పనిచేస్తున్నారని కొనియాడారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్న ప్రాంతాలే అభివృద్ధి చెందుతాయని పేర్కొన్న మంత్రి, హుజూర్నగర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు.








జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు అత్యాధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వీటిని జిల్లా పోలీస్ కార్యాలయం, రాష్ట్ర టెక్నికల్ విభాగంతో అనుసంధానం చేసి 24 గంటల పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటులో హుజూర్నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చరమందరాజు, ఐదు మండలాల ఎస్సైలు ప్రత్యేక కృషి చేశారని ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధాదేశ్‌ముఖ్, పట్టణ అధ్యక్షులు గలి రవి, ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ చరమందరాజు, ఎస్సైలు నరేశ్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, సైదిరెడ్డి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు

**– కార్యక్రమ సమర్పకులు**

**అధ్యక్షులు అభ్యుదయ కళా సమితి నారాయణం భాస్కర శర్మ**

**రంగారెడ్డి, జూన్ 01 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఈనెల రెండవ తేదీ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు 20 26 రవీంద్ర భారతి సమావేశ మందిరం మొదటి అంతస్తులు సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమం సమర్పకులు అభ్యుదయ కళా సమితి అధ్యక్షులు నారాయణ భాస్కర శర్మ తెలిపారు సోమవారం ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యమ నాయకులు పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ఆత్మీయ అతిథిగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ విశిష్ట అతిథిగా సీనియర్ తొలి ఉద్యమకారులు డి సుదర్శన్ రావు గౌరవ అతిథులుగా ఉద్యమకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి రామరాజు 69వ ఉద్యమ నాయకుడు కే కరుణాసాగర్ రాష్ట్ర రంగస్థల సమాఖ్య అధ్యక్షులు నటులు గాయకులు, రచయిత నిర్మాత దర్శకులు టి రామచంద్రరావు ఆత్మీయ అతిథిగా రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు జెనియ విష్ణువర్ధన్ ప్రత్యేక ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అమరవీరుల సంఘం కార్యవర్గ సభ్యులు స్వర్గీయ శ్రీకాంతాచారి మాతృమూర్తి కాసోజు శంకరమ్మ హాజరవుతారని తెలిపారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభమవుతుందని అభ్యుదయ కళా సమితి సభ్యులు ప్రార్థన గీతం ఆలపిస్తారని తెలిపారు భాస్కర శర్మ బృందంకి భక్తి సంగీత విభావరి నంది అవార్డు గ్రహీత మేకపాటి



బాపనపల్లి వెంకటస్వామి చే రావణబ్రహ్మ ఏకపాత్ర అభినయం లయ డాన్స్ అకాడమీ గురు శిష్య బృందంతో టి పద్మాలత భరతనాట్యం నృత్యాలయ డాన్స్ అకాడమీ శిష్య బృందం చకిలం రజని కూచిపూడి నృత్యం ఉంటుందని సీనియర్ జర్నలిస్టు రుద్రవీణ బాలసుబ్రమణ్యం కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారని ఈ కార్యక్రమంలో సంగీత కళాకారులు డాక్టర్ ఏడిద బాలసుబ్రమణ్యం మంగళంపల్లి స్వర్ణలత దీపా పరిమళ ఎన్ రాజేశ్వరి బి లక్ష్మి జి సంగమేశ్వర్ మాధవి మోహన్ సంగీతలక్ష్మి సాయి ప్రజ్వల కీబోర్డుపై రామచంద్రమూర్తి తబలాపై ఎం రమేష్ బాబు పాల్గొంటారని కావున నాయకులు ఉద్యమకారులు సంగీత ప్రియులు కళాభిమానులు ప్రింట్ ఎలక్ట్రానిక్స్ మీడియా మిత్రులు హాజరుకావాలని నారాయణం భాస్కర శర్మ కోరారూ

# బిసి నేతపై వేసిన ఫ్లెక్సీలు ఓ దుర్మార్గపు చర్య...

**– సమాజాన్ని తప్పుద్రోవ పట్టించాలని చూస్తే ఖబడ్దార్...**

**– ఈటల రాజేందర్ ప్రజా నాయకుడు....**

**– ఆయనను ప్రజల నుండి విడదీసే దమ్ము ఎవరికి లేదు.....**

**– బీసీ సంఘ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ ధ్వజం.....**

**సూర్యాపేట టౌన్, జూన్ 01 (సూర్య సేన) :** తెలంగాణ ఉద్యమ నాయకుడు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర ప్రముఖ నాయకులు. ఈటెల రాజేందర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దుర్మార్గపు చర్య అని బీసీ సంఘ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ అన్నారు. రాజకీయంలో అవగాహన లేని వ్యక్తులు రాత్రికి రాత్రే దొంగ చాటుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుద్రోవ పట్టించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ తప్పుడు చర్యను ఖండిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం పాటు శాసన సభ్యులుగా, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగాడని వివరించారు. రాజేందర్ ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులే ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. అట్టి వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో జరగనున్న కేంద్ర ప్రభుత్వ



మంత్రి వర్గ విస్తరణలో ఈటలకు స్థానం లభించబోతుందని, కావాలనే సొంత పార్టీ నేతలే ఈ చర్యను ప్రోత్సహించి ఉంటారనే అనుమానం వ్యక్తం చేశారు. ఆయన జీవితం తెలంగాణ సమాజంలో ఓ తెరిచిన పుస్తకం అని,ఆయనపై ఎన్ని ఆరోపణలు వచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇకనైనా వక్రబుద్ధి బుద్ధి కలిగిన ఓ నాయకులరా ముందు బీసీ బిడ్డలపై నిందారోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర జేఏసీ చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు ముద్ద బిక్షపతి యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్ర విజయ్,జిల్లా నాయకులు పేరాల సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు దారితో ఇక్కట్లు....

**– కంకర తేలి గుంతల మాయమైన రహదారి**

**– సీసీ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికుల విజ్ఞప్తి**

**రంగారెడ్డి, జూన్ 01 (సూర్య సేన) :** అసలే ఇరుకు రహదారి దానికి తోడు గుంతలు దీనితో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు .మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట కూడలి సమీపంలోని వైన్ షాప్ ఎదుట దారి పాడు అవడంతో రద్దీ వేళ్ళల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గతంలో మీర్పేట అల్మాస్గూడ వెళ్లే ప్రధాన రహదారి కావడంతో విస్తరించి అభివృద్ధి చేశారు. రోడ్డంతా విశాలంగా ఉన్నప్పటికీ ఇక్కడకు వచ్చేసరికి ఇరువైపులా ఈరుకుగా ఉండడం బస్సు లేదా ఏదైనా పెద్ద వాహనం వస్తే ఇతర వాహనదారులకు ఇబ్బందిగా మారుతుంది. రోడ్డుకు ఒకవైపు వైన్ షాపు కు వచ్చే వాహనాల పార్కింగ్ మరో వైపు టిఫిన్ సెంటర్ ఇతర షాపులు ఉండడంతో రహదారి ఇరుకుగా మారింది నిత్యం ఇక్కడ ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని వాహనదారులు వాపోతున్నారు.

– మరమ్మతులు చేసినా ఫలితం శూన్యం

అధికారులు ఈ రహదారికి ఎన్నిసార్లు మరమ్మత్తులు చేసిన వారం రోజులు తిరిగేలోపు సమస్య మళ్ళీ మొదటి వస్తుందని రోడ్డుకు ఆనుకొని ఉన్న టిఫిన్ సెంటర్ ఇతర షాపులో నిర్వాహకులు రోడ్డుపైననే వాడిన నీటిని పారబోస్తూ ఉండడంతో కంకర తేలి రోడ్డు గుంతల మయంగా మారుతుంది అని వాహనదారులు ఆరోపిస్తున్నారు. డాంబర్ వేసి ఎన్నిసార్లు మరమ్మతు చేసిన లాభం ఉండదని శాశ్వతంగా సమస్య పరిష్కారం కావాలంటే రహదారి ఇరుకుగా గుంతలు ఏర్పడ్డచోట సిసి రోడ్డు వేయాలని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.



## సంపాదకీయం

మంగళవారం, జూన్ 2, 2026

# మారుతోన్న బెంగాల్..

భారత సరిహద్దులో అత్యంత కీలకమైన చికెన్ నెక్ కేంద్రం చేతుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేసే కీలకమైన 'చికెన్ నెక్' (సిలిగురి కారిడార్) ప్రాంతంపై కేంద్ర ఏజెన్సీల నియంత్రణ పెరిగే ముఖ్యమైన అభివృద్ధి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలోని సుమారు 120 ఎకరాల భూమి, జాతీయ రహదారి మార్గాలను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీ ఎస్ ఎఫ్)కు అప్పగించాలని సువేందు అధికారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 22 కి.మీ. పొడవైన ఈ సంవేదనాత్మక ప్రాంతంపై కేంద్రం పట్టు మరింత బలపడనుంది. చికెన్ నెక్ అనేది భౌగోళికంగా చాలా సన్నటి, వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన కారిడార్. ఇది పశ్చిమ బెంగాల్‌ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాంతం ఈశాన్య భారత అభివృద్ధికి 'జీవనాడి'లాంటిది. బంగ్లాదేశ్ సరిహద్దుతో పొరుగున ఉన్నందున, ఇక్కడ భద్రతా సవాళ్లు ఎక్కువ. సరిహద్దు అతిక్రమణలు, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఇతర అనుచిత కార్యకలాపాలకు ఈ ప్రాంతం లక్ష్యంగా మారే అవకాశం ఉంది. తాజా నిర్ణయం ద్వారా భద్రతా దృక్పథం మార్చాలని అధికారులు భావిస్తున్నారు. స్థానిక అంతరాయాలు తగ్గి, భద్రతా బలగాలకు స్వేచ్ఛగా కదలికలు సాధ్యమవుతాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే సంభావ్య బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చు. ఈ చర్య దేశ భద్రతా దృక్పథంలో భాగంగా చూడాలి. ఇటీవలి కాలంలో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారఅరాచకం నుంచి మొదలు పెడితే అన్యాయం వరకు.. అక్రమం నుంచి మొదలుపెడితే దుర్మార్గం వరకు.. దౌర్జన్యం నుంచి మొదలుపెడితే హింస వరకు.. ఇలా ఎన్ని పదాలుంటే అన్ని పదాలు.. వెస్ట్ బెంగాల్లో మమతా పరిపాలనకు సరిపోవు. గుండా రాజ్ దర్జాగా సాగింది. రక్తపాతం అడ్డు లేకుండా నడిచింది. 15 సంవత్సరాలు పాటు వెస్ట్ బెంగాల్ రావణకాష్టం లాగా రగిలిపోయింది. 15 సంవత్సరాలుగా అడ్డుకుంటూనే ఉంది.. జాతి ప్రయోజనాలు ఆమెకు అవసరం లేదు. దేశ ప్రయోజనాలు అవసరం లేదు. ఆమెకు కావాల్సింది ఓటు బ్యాంకు రాజకీయాలు. తన అధికారం కోసం.. ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఏకంగా దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. చివరికి 15 సంవత్సరాల పాటు దేశ భద్రతతో ఆడుకుంది. చివరికి పాపం పండి ఓడిపోయింది. 15 సంవత్సరాల పరిపాలన కాలంలో వెస్ట్ బెంగాల్లో మమత బెనర్జీ సృష్టించిన అరాచకాలు మామూలువి కావు. చివరికి తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి బంగ్లాదేశ్ మంచి వచ్చిన వారికి ఓటు హక్కు.. ఆధార్ కార్డు వంటి సదుపాయాలు కల్పించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒక మతం వారికి విపరీతమైన ప్రయారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాష్ట్రం పూర్తిగా అదుపు తప్పిపోయింది. కేంద్రం పాటు లేకుండా పోయింది. దేశ భద్రతపరంగా అత్యంత సున్నితమైన ఈ రాష్ట్రంలో అక్రమ చొర బాట్లు నిత్యం జరగడం మొదలుపెట్టాయి. చివరికి మమత ఆగడాలు తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టారు. ఫలితంగా అక్కడ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలోమీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది.. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరిహద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి.. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా.. మనదేశంలో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం.. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 సంవత్సరాల పాటు ఇలా ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది. ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి ప్రజలకు ఆగ్రహం కలిగి. మమత పరిపాలనకు ఎండ్ కార్డు పడింది. అయితే ఇక్కడే ఆమె అక్రమ పరిపాలనకు సంబంధించిన ఒక్కొక్క అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బెంగాల్ రాష్ట్రంలో టిఎంసి కార్యాలయాలు మూతపడ్డాయి. మొన్నటిదాకా ఒక వెలుగు వెలిగిన ఆ కార్యాలయాలు ఇప్పుడు అమావాస్య చీకటిని తలపిస్తున్నాయి. ఇటీవల కోల్కతా నగరంలోని బిధాన్ నగర్ పరిధిలోని డివిజన్ కార్యాలయాన్ని తెరిచారు. అందులో కుప్పలుగా ఆధార్ కార్డులు బయటపడ్డాయి. అవన్నీ కూడా పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సి ఉంది.


సూర్యసేన

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్స్ మరియు వార్తల కోసం

సంప్రదించండి: 9951241048


# జీవించే హక్కుకు విఘాతం!




నేరం రుజువయ్యేవరకు ప్రతి నిందితుడూ నిర్దోషే అన్నది సహజ న్యాయసూత్రం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 నిర్దేశం ప్రకారం... ప్రతి పౌరుడికీ జీవించే హక్కు ఉంది. దానిని అకారణంగా కానీ, ఏ కారణంగానైనా కానీ నిర్దాక్షిణ్యంగా హరించడం న్యాయసూత్రాలకు విరుద్ధం. కానీ, దేశంలో వివిధ కేసుల్లో 5 లక్షల 30 వేల మందికి పైగా జైళ్లలో ఉంటే, అందులో 75 శాతం మంది నేరం రుజువు కాకుండానే అప్రకటిత కారాగార శిక్ష అనుభవించాల్సి రావడం విచారకరం. విచారణలో తీవ్రమైన జాప్యం, న్యాయాన్ని పొందలేని నిందితుల కుటుంబ నేపథ్యం, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో పాలకుల నిరంకుశ, ప్రతీకార భావన- అనేకమంది ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గిపోవడానికి కారణమవుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకూ, సహజ న్యాయసూత్రాలకూ తీవ్రమైన విఘాతం కలిగిస్తోంది.

2020 ఢిల్లీ అల్లర్ల కేసులో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకుడు ఉమర్ ఖలీద్‌ను ఉపా చట్టం కింద అరెస్టు చేసి ఐదేళ్లు దాటుతోంది. ఇంతవరకూ విచారణ ప్రారంభం కాలేదు. ఛార్జిషీట్ దాఖలు ప్రక్రియ కూడా నత్తనడకన సాగుతోంది. మధ్యలో బెయిల్ కోసం అనేకసార్లు ప్రయత్నించినా కోర్టులు నిరాకరిస్తున్నాయి. 'భారీ కుట్ర' అంటూ దర్యాప్తు సంస్థలు బనాయించిన ఆరోపణలనే ప్రాథమిక ఆధారంగా పరిగణించి, బెయిల్ ఇవ్వటానికి నిరాకరించడం రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిగత స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తోంది. ఏళ్ల తరబడిన నిర్బంధం తరువాత నిందితులపై నేరం రుజువు కాకపోతే- వారు కోల్పోయిన జీవితాన్ని ఎలా తిరిగి ఇస్తారన్న ప్రశ్న కూడా చాలా విలువైనది.

బ్రిటీషు పాలకులు భారత పౌరులపై ప్రయోగించిన నిర్బంధ, నిరంకుశ చట్టాలకు గంపగుత్త రూపం ఉపా. ఈ చట్టంలోని సెక్షన్ 43డి (5) ప్రకారం- దర్యాప్తు సంస్థ చూపించిన ప్రారంభ ఆధారాలనే నిజమన్నట్టు కోర్టులు భావించి, నిందితులకు బెయిల్ ఇవ్వకూడదనేది అత్యంత కఠినమైన నిబంధన. పూర్తి విచారణ జరపకుండానే ఎన్నేళ్లయినా జైలులో బంధించడం పట్ల అనేకమంది న్యాయనిపుణులు, ప్రజాస్వామ్యవాదులు మొదటినుంచీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. మత ప్రాతిపదికన పౌరసత్వ చట్ట సవరణ తీసుకురావటాన్ని దేశంలో అనేకమంది వ్యతిరేకించగా, ఉమర్ ఖలీద్ వంటి వారూ నిరసన ఉద్యమంలో పాల్గొన్నారు. అది రాజ్యాంగబద్ధమైన హక్కు. అదెలా భారీ కుట్ర, దేశద్రోహమూ అయిందో దర్యాప్తు సంస్థలు ఇంతవరకూ ఒక్క రుజువూ చూపలేదు. అయినప్పటికీ పదేపదే బెయిల్ నిరాకరణ కొనసాగుతోంది.

ఉపా లాంటి కేసుల్లో సైతం నిందితులను ఏళ్ల తరబడి నిర్బంధించడం సరైంది కాదని, అక్కడ కూడా బెయిల్ పొందటాన్ని హక్కుగా భావించాల్సి ఉంటుందని ఐదు రోజుల క్రితం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న వ్యాఖ్యానించడం- ఈ అంశానికి ఉన్న ప్రాధాన్యాన్ని ముందుకు తెస్తోంది. 2019 -- 2023 మధ్య ఉపా చట్టం కింద 10,440 మందిని అరెస్టు చేసి జైళ్లలో ఉంచితే, ఇంతవరకూ విచారించి దోషులుగా తేల్చింది కేవలం 335 మందినే! మిగతా వారంతా కేవలం ఆరోపణలతోనే కారాగారాల్లో మగ్గుతున్నారు. ఇందులో మోడీ--అమిత్ షా హయాంలోని బిజెపి ప్రభుత్వం దురుద్దేశపూరితంగా బనాయించిన కేసులే ఎక్కువన్నది బహిరంగ రహస్యం. మోడీ రాజకీయ, పాలనాపరమైన విధానాలను ప్రశ్నించటమే దేశద్రోహమన్న తీరులో చట్టాలను దుర్వినియోగం చేయడం, దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు. మానవీయ విలువలకు తలవొంపు.

ఇక సాధారణ కేసుల్లో కూడా లక్షలాది మంది సామాన్యులు విచారణ, బెయిళ్లు లేకుండానే చీకటి జైళ్లలో కునారిల్లిపోతున్నారు. ఇందులో దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతుల వారే అత్యధికంగా ఉండడం గమనార్హం. విశాఖ ఏజెన్సీలోని వందలాది మంది ఆదివాసీలు గంజాయి కేసుల్లో ఇరికించబడి, విచారణ లేకుండానే కారాగార శిక్ష అనుభవిస్తున్నారు.

న్యాయసహాయం అందకపోవడం, పెద్దఎత్తున ధనరూపంలో పూచీకత్తులు చెల్లించే ఆర్థిక స్తోమత లేకపోవడం వారి విలువైన జీవితాన్ని జైలు గోడలకే పరిమితం చేస్తోంది. రాజ్యాంగ సూత్రాలూ, న్యాయ సుభాషితాలూ మాటలకే పరిమితం కావడం వల్ల ప్రయోజనం లేదు. పాలకుల కక్షకు, రాజకీయ దురుద్దేశాలకూ చట్టాలూ, న్యాయవ్యవస్థ ఉపకరణాలు కాకూడదు. అందుకే న్యాయవ్యవస్థ పౌరుల రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడే నిబద్ధతతో వ్యవహరించాలి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్నట్టు- "రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే మనుషుల మీదే దాని జయాపజయాలు ఆధారపడి ఉంటాయి."

# వైసీసీలో కాపు నేతల యాక్టివ్



విజయవాడ,: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉండగా పదవులు, ఆర్థికంగా లాభ పొందిన వారిలో రెడ్డి సామాజిక వర్గం నేతలు అధికం. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ఓటమి ఎదురైన తర్వాత పూర్తిగా సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. జగన్ ఎంతవరకు కాపు నేతలతో రాజకీయం చేస్తున్నారు. తమ వారిని మాత్రం రక్షించుకునే పనిలో ఉన్నారు. ఈ రాజకీయం తెలియక వైసీపీలో కాపు నేతలు జగన్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ప్రయోజనాలు రెడ్డి సామాజిక వర్గం నేతల వైతే.. కేసులతోపాటు వివాదాస్పద ముద్ర కాపు నేతలకు దక్కుతోంది. ఇది ఎంత మాత్రం కాపు నేతలు గ్రహించడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖామంత్రిగా ఉండేవారు సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యుడితో పాటు టీటీడీ చైర్మన్ పదవి అనుభవించారు వైవి సుబ్బారెడ్డి. ఉత్తరాంధ్రకు సమన్వయకర్తగా ఉంటూ.. బాగానే వెనకేసుకున్నారు విజయసాయిరెడ్డి. అమరావతి పై విషం కక్కుతూ అడుగడుగునా అడ్డుకున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. రాయలసీమను తన కనుసైగతో శాసించారు పుంగనూరు పెద్దిరెడ్డి.

## ఇండిగో నష్టం రూ.2,537 కోట్లు...




దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, జనవరి- మార్చి త్రైమాసికానికి రూ.2,537 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ క్షీణించడం, కార్మిక చట్టంలో మార్పులు, కార్యకలాపాల నిర్వహణలో సవాళ్లు ఇందుకు కారణమయ్యాయి. 2024-25 ఇదే కాలంలో సంస్థ రూ.3,067.50 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. ఏడాది వ్యవధిలో మొత్తం ఆదాయం రూ.23,097.50 కోట్ల నుంచి 3% పెరిగి రూ.23,830.70 కోట్లకు చేరింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికీ ఇండిగో రూ.2,393.60 కోట్ల నష్టాన్ని చవిచూసింది. 2024-25లో రూ.7,502.50 కోట్ల నికర లాభాన్ని సంస్థ నమోదు చేసింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 6.4% పెరిగి రూ.89,513.40 కోట్లకు చేరింది.

నష్టం ఎందుకంటే..: 2025-26లో విదేశీ మారకపు ద్రవ్యం రూపంలో రూ.8,100 కోట్ల నష్టం వచ్చిందని కంపెనీ తెలిపింది. 2025 డిసెంబరులో విమాన సర్వీసుల్లో ఏర్పడిన భారీ అంతరాయాల వల్ల, రూ.580 కోట్ల ప్రతికూల ప్రభావం పడిందని వెల్లడించింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు సంబంధించిన వ్యయాలు రూ.1,200 కోట్లుగా నమోదయ్యాయి. '2025-26లో చాలా సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొన్నాం. ఈ పరిణామాలే లాభదాయకతపై ప్రభావం చూపాయి. అయితే మా సీట్ల సామర్థ్యం 9.5% పెరిగింద'ని ఇండిగో ఎండీ రాహుల్ భాటియా తెలిపారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 6.4% పెరిగి రూ.89,513.40 కోట్లకు చేరింది.




# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి...





- రాష్ట్రంలో తడిసిన ధాన్యానికి పూర్తి మద్దతు ధర
- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం -- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- తిరుమలగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన అధికారులతో సమీక్ష సమావేశం

**సూర్యాపేట, జూన్ 01 (సూర్య సేన) :** రైతులు పండించిన ధాన్యాన్ని గింజ లేకుండా పూర్తిస్థాయిలో పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పత్రికా విలేఖరుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ మద్దతు ధరకు కొనుగోళ్లు చేపడు తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అదనపు సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో 71 రైస్ మిల్లులను కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేయగా, మరో 22 మిల్లులను అదనంగా ధాన్యం సేకరణకు సిద్ధం చేసినట్లు వివరించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా కూలీల కొరత ఏర్పడటంతో ధాన్యం ఎగుమతులు, దిగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని మంత్రి తెలిపారు. అయినప్పటికీ రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. లారీల కొరతను అధిగమించేందుకు పోలీసు శాఖ సహకారంతో ఇసుక, సిమెంటు ఇతర అవసరాలకు వినియోగిస్తున్న లారీలను ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది కలుగకుండా రవాణాకు మళ్లించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పంట సీజన్‌లో అత్యధిక స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత రాష్ట్రానికి దక్కిందన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు చేశామని చెప్పారు. రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన 48 నుండి 72 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. భారత దేశంలో యాసంగి వరి ధాన్యంలో 63 శాతం తెలంగాణ నుంచే సరఫరా అవుతోందని, వరి ఉత్పత్తి, కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉ ఒదని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని జూన్ 4 నాటికి పూర్తిగా తరలించి కొనుగోలు ప్రక్రియను ముగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీఓవేణుమాధవరావు, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఏపీఎం లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చామంతి – నరేష్, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టు ఉద్యమానికే భవిష్యత్తు: పోకల వెంకటేశ్వర్లు



- రంగాపురంలో సీపీఐ శాఖా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక

**గరిడేపల్లి ప్రతినిధి, జూన్ 01 (సూర్య సేన) :** దేశ భవిష్యత్తు కమ్యూనిస్టు ఉద్యమాలపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్రజెండాకు పూర్వ వైభవం రావడం ఖాయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన సీపీఐ శాఖా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదని పేర్కొన్న ఆయన, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు అమలు చేస్తూ పేద ప్రజల సమస్యలను విస్మరిస్తోందని విమర్శించారు. దేశంలో మతోన్మాద శక్తులు పెరుగుతున్నాయని, మైనార్టీలపై దాడులు అధికమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగ నియామకాలు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి హామీలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. రైతులందరికీ ప్రకటించిన మేరకు రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభకు సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు తిరగమళ్ల కిరణ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో రంగాపురం గ్రామ సీపీఐ నూతన కార్యదర్శిగా కుంభం వెంకటి, సహాయ కార్యదర్శిగా పెద్దోజు అనిల్ చారి ఎన్నికయ్యారు. మరో ఏడుగురు సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు తిరగమళ్ల కిరణ్‌ను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, గ్రామ సర్పంచ్ కట్టా కళ్యాణి, పోటు కృష్ణబాబు, రాజా సాత్విక్, కట్టా అశోక్, పగడాల శ్రీను, శౌరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు – జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్




- ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.
- ఈనెల 30 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట, జూన్ 01 (సూర్య సేన) :** శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూన్ ఒకటి నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉ సిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉ ల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవు అని సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్

**సూర్యాపేట, జూన్ 01 (సూర్య సేన) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుస్తున్న ప్రభుత్వం....




**నల్గొండ / దేవరకొండ, జూన్ 01 (సూర్య సేన) :** పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.


సోమవారం ఆయన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజక వర్గంలోని దేవరకొండ మండలం, శక్కు తండా గ్రామంలో నిర్మించిన 6 ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో గృహప్రవేశ కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో బ్యాండు వాయిద్యాలు, పూల వర్షం, హారతులతో వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ గృహాలను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏ తండాలోనూ గుడిసెలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో నియోజక వర్గంలోని అన్ని తండాలను గుడిసెలు లేని తండాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం, తదితర మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. అనంతరం దేవరకొండ ఆర్టీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూసేకరణ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురోగతి లేని దరఖాస్తులు, ప్రతిపాదనలను తొలగించి అర్హులైన కొత్త లబ్ధిదారుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో దేవరకొండ ఆర్డిఓ పద్మప్రియ, తహసిల్దార్ సంజీవ్ కుమార్ ,ఎంపీడీవో డానియల్, గ్రామ సర్పంచ్ మోహనలాల్, రామ్ సింగ్ , పంచాయతీ కార్యదర్శి కీర్తి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ,గ్రామస్తులు, ప్రజాప్రతిని పాల్గొన్నారు.

# డీజే నిర్వాహకులు నిబంధనలు పాటించాలి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్సై శ్రీకాంత్ గౌడ్

**గరిడేపల్లి ప్రతినిధి, జూన్ 01 సూర్య సేన) :** డీజే నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, న్యాయస్థానాల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ సూచించారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం డీజే యజమానులు, నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రాబోయే పండుగలు, వివాహాలు, ఇతర శుభకార్యాల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా ముందస్తు చర్యల్లో భాగంగా డీజే యజమానులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందకుండా డీజే కార్యక్రమాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అనుమతులు పొందిన సందర్భాల్లో కూడా నిర్ణయించిన శబ్ద పరిమితులను మించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక శబ్దం వల్ల వృద్ధులు, చిన్నారులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, ప్రజల ఆరోగ్యం, ప్రశాంతతకు భంగం కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిబంధనలకు విరుద్ధంగా డీజేలు నిర్వహించడం, అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లను వినియోగించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. అనుమతులు లేకుండా డీజే కార్యక్రమాలు నిర్వహించినా, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే డీజే సౌండ్ బాక్స్‌లు, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని ఎస్సై పేర్కొన్నారు. ప్రజలు, డీజే నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్, జూన్ 01 (సూర్య సేన) :** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 57 దరఖాస్తులు, డీపీఓ 6, మున్సిపాలిటీ 6, డిడబ్ల్యుఓ 4, మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,

మొత్తం 103 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఏవో, డిఎంహెచ్ఓ వెంకటరమణ,డి ఇ ఓ అశోక్, డి సి ఓ ప్రవీణ్, డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, ఎస్ సి సంక్షేమ అధికారి దయానందరాణి ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలి....



- రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, జూన్ 01 (సూర్య సేన) :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా ముగించాలని రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాగారం మండలం ఫణిగిరి ఐకెపి సెంటర్ ను తనిఖీ చేశారు ఈ సెంటర్లో మొత్తం 1571 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చినదని, ఇందులో ఇప్పటివరకు 1488 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగినదని మిగిలిన ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని మండల ఏపీఎం వెంకట రెడ్డి మంత్రికి వివరించారు. తదుపరి మంత్రి మాట్లాడుతూ నాగారం మండలంలోని మహిళలకు మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన బస్సులు మంజూరు చేయడం జరుగుతుందని మండలంలోని గ్రామపంచాయతీలో మహిళా శక్తి భవనాలు కట్టించడం జరుగుతుందని మహిళలను కోటీశ్వరులుగా చేయటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, డి ఆర్ డి ఏ పి డి సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, సర్వోత్తమ్ రెడ్డి, మండల ఏపిఎం వెంకటరెడ్డి ఐకేపీ మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# "జల్ సంచయ్ జల్ భాగీదారి" కార్యక్రమంలో నల్గొండ జిల్లా రెండో స్థానం...






**నల్గొండ, జూన్ 01 (సూర్య సేన) :** "జల్ సంచయ్ జల్ భాగీదారి" కార్యక్రమంలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్
బి. చంద్రశేఖర్ అధికారులను అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆయన వివిధ అంశాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా "జల్ సంచాయ్ జన్ బాగిదారి" కార్యక్రమం కింద జిల్లాలో లక్ష ,50,000 పనులు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించగా, లక్ష ఇరవై తొమ్మిది వేల పనులను పూర్తి చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సిబ్బంది, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులను ఆయన అభినందించారు. అన్ని పథకాల అమలలో ఇదేవిధంగా అధికారులందరూ టీం వర్క్ చేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. అలాగే ఈనెల 1 నుండి 5 వరకు " స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమ విజయవంథానికి జిల్లా అధికారులందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన "స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఈ నెల 1 నుండి 12 వరకు పర్యావరణ వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా జూన్ 1న పర్యావరణంపై అవగాహన కల్పించడం , జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవం , నాలుగున విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాల నిర్వహణ, ఐదున పర్యావరణ దినోత్సవం, ఆరున ప్రకృతి కార్యక్రమాల నిర్వహణ, జూన్ 8న మౌలిక సౌకర్యాల కల్పన, 9న కమ్యూనిటీ పర్యావరణ కార్యక్రమాలు, 10న గ్రాస్ రూట్ పర్యావరణ కార్యక్రమాలు, 11న జూ మరియు వన్యప్రాణులు వన దర్శిని కార్యక్రమం,
12న వీటన్నిటిపై సమీక్ష ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నూతనంగా ప్రవేశపెట్టనున్న ఆరోగ్య కార్డులు, సర్వీస్ రిజిస్టర్ల ఆన్లైన్ అప్డేషన్ కు సంబంధించి అన్ని శాఖల అధికారులు తక్షణమే ఐ ఎం ఎఫ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నీ జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 43, ఇతర శాఖలకు 75 మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎఫ్ఓ ఎస్. రాజశేఖర్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను, అంతేకాక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై రూపొందించిన నూతన నియమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో ఫిర్యాదుల స్వీకరణ



**– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్గొండ, జూన్ 01 (సూర్య సేన) :** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 46 మంది బాధితులు తమ సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు మరియు ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ కి అందజేశారు. ప్రతి ఫిర్యాదును జిల్లా ఎస్పీ పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యలను త్వరితగతిన చట్టప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడిన ఎస్పీ, ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుకు రావాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు.

# దళిత క్రిస్టియన్ల సభను విజయవంతం చేయండి... క్రిస్టఫర్




**నల్గొండ టౌన్, జూన్ 01 (సూర్య సేన) :** కేంద్ర ప్రభుత్వం దళిత క్రిస్టియన్ల ఎస్సీ హోదాను రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని అందుకు నిరసనగా యావత్ క్రైస్తవ సమాజం ఒక్కటై పోరాటం చేయాలని టీఎస్ క్రిస్టఫర్హా పిలుపు నిచ్చారు. ఈనెల 13న నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐసిఎఫ్ నల్లగొండ కో పెద్దమాము ఆర్డినేటర్ డేవిడ్ రాజుహా అధ్యక్షతన సోమవారం పట్టణంలోని సువార్త నిలయంలోహా వివిధ గ్రామం నుంచి జిల్లా వ్యాప్తంగా నల్లగొండ పాస్టర్ ఫెలోషిప్, పెద్దలు, రోమన్ క్యాథలిక్ పాదర్స్, ఎంప్లాయిస్ లుహా క్రైస్తవులు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికిహా టీఎస్ క్రిస్టఫర్ పాల్గొని మాట్లాడుతూ దళితహా హాక్రిస్టియన్ ల ఎస్సీ హోదాను రద్దు చేసే ఆలోచనను నిరసిస్తూ ఏఐసీఎఫ్ ఆధ్వర్యంలోహా ఈనెల 13న నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించే సభను విజయవంతం చేయాలనిహా పిలుపునిచ్చారు. ఈ సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగహా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ఈహా బహిరంగ సభ ను విజయవంతంహా చేయాలని కోరారు.హా దళిత క్రైస్తవులకు న్యాయమైన హక్కు దళిత హోదా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేహా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘా ప్రతినిధులు,హా రోమన్ క్యాదలిక్ శౌరయ్య, సీబీసీహా జేమ్స్, పాస్టర్ లు ప్రవీణ్, సమర్పణ కుమార్, మోసెస్, జాకబ్, ఫాదర్ జీవన్ కుమార్, చింత సుధాకర్, శ్రీను, యాకోబు, ప్రభుదాసు, రిటైర్డ్ హెచ్ఎంహా హాకొంపల్లి భక్షపతి, రిటైర్డు ఎస్సీఇహా చిట్యాల పాల్ రాజు, మాచర్ల గిరి ప్రకాశ్, మాగి జోసెఫ్, మేడి లక్మయ్య, సంజీవయ్య, దుబ్బ ప్రేమ్ కుమార్,హా ఆనందమయ్య, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విధిరాతకు ఎదురీది ప్రిన్సిపాల్ గా పదోన్నతి



**– ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఎస్. మల్లిక**

**నేలకొండపల్లి / ముదిగొండ, జూన్ 01 (సూర్య సేన) :** పట్టుదల ఉంటే సాధ్యం కానిదేది ఉండదని నిరూపించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లిక. ఇటీవల జరిగిన ప్రమోషన్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముదిగొండ ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందిన ఎస్. మల్లికను ముదిగొండ ఎంపీడీవో విజయ ఘనంగా సన్మానించారు. పుట్టుకతో అంధురాలైనప్పటికీ బ్రెయిలీ లిపి ద్వారా చదువుకొని జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించి అంచలంచలుగా ఎదుగుతూ ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందడం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు.
ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేద్దాం...
ప్రభుత్వ కళాశాలలో క్వాలిఫైడ్ అధ్యాపకులు మరియు నాణ్యమైన విద్య లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేలకొండపల్లి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ యన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి నందు డాక్టరేట్ పొందిన అధ్యాపకుల చేత బోధన జరుగుతుందని మరియు అత్యాధునిక ప్రయోగశాలలు, బాలురకు మరియు బాలికలకు విడివిడిగా కళాశాల ఆవరణలోనే హాస్టల్ సదుపాయం కలదని, ఈ ప్రాంత విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ముదిగొండ సర్పంచ్ ఉపేందర్ నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలలు బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో విజయ గారిని మరియు ముదిగొండ సర్పంచ్ ఉపేందర్ ని సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటి మామిడిపల్లి పాఠశాలను సందర్శించిన పిల్లలమర్రి గ్రామస్తులు....

**సూర్యాపేట రూరల్, జూన్ 01 (సూర్య సేన):** హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వంటి మామిడిపల్లి గ్రామంలో విజయవంతంగా కొనసాగుతున్న ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను పిల్లలమర్రి గ్రామస్తులు సందర్శించారు. ఆదివారం స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో 40 మంది తల్లిదండ్రులు తరలివెళ్లారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలను పేరెంట్ మేనేజ్మెంట్ స్కూల్ గా అభివృద్ధి చేసుకొని ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రారంభించేందుకు సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒంటిమామిడిపల్లి పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మోహన్ మాజీ చైర్మన్ రాజులు పాఠశాల అభివృద్ధికి సంబంధించిన వివరాలను గ్రామస్తులకు తెలిపారు. పాఠశాల అభివృద్ధిని తల్లిదండ్రులు ఐక్యత, అవగాహన ఉంటే సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యకోసం ప్రభుత్వం కేటాయించిన ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటుగా ఇంగ్లీష్ మీడియం బోధించేందుకు కొంతమంది ఉపాధ్యాయులను ఎంపిక చేసుకున్న విధానాన్ని వివరించారు. పాఠశాల




నిర్వహణలో కొన్ని విమర్శలు ఎదురైనప్పటికీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలతో జీవితంలో చెప్పలేని అనుభూతి మిగులుతుందని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు సాగితే అద్భుత ఫలితాలు రాబట్టొచ్చని పేర్కొన్నారు. తరలి వెళ్లిన సైదులు, ఉపేందర్, మహేష్, సతీష్, కిరణ్, వేణు,నవీన్, ప్రసాద్, లక్ష్మణ్, రమేష్, కర్ణాకర్, నాగరాజు, అశోక్, మహిళలు తదితరులు ఉన్నారు.

# కుమ్మర్ల ను బీసీ 'ఏ 'గ్రూపులో చేర్చి కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి....

**– రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ డిమాండ్**

**హైదరాబాద్, జూన్ 01 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బీసీ కులాలకు చేతివృత్తిధారుల ఆర్థిక వికాసం కోసం ఆయా కులాలకు కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి వాటికి ఛైర్మెన్లను పాలకవర్గాన్ని నామినేట్ చేయడం హర్షణీయం. సామాజికంగా ఆర్థికంగా విద్య ఉద్యోగ ఉపాధి పరంగా వెనుకబడిన కుమ్మర కులాన్ని బీ సీ బి గ్రూప్ నుండి బీసీ ఏ గ్రూపులోకి చేర్చి సామాజిక న్యాయాన్ని చేకూర్చాలని అన్నారు. కుమ్మర సామాజిక వర్గ సమగ్ర వికాసం కోసం కుమ్మర్లకు కుమ్మర
కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కుమ్మర్లు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి క్రియాశీలక పాత్ర పోషించినప్పటికీ తాము ఎదుర్కొంటున్న ఆర్థిక ఉపాధి ఉత్పత్తి తమ ఉత్పత్తుల కు మార్కెటింగ్ సమస్యలు నేటికి పరిష్కారం కాకపోవడం శోచనీయమని కొల్లూరి అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారాలోకి రావడానికి కుమ్మర కులస్తులు కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆకాంక్షలు నెరవేరిస్తుందనే ఆశతో ఉన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనలో బాగంగా కుమ్మర వృత్తి దారుల సమస్యలు పరిష్కరిస్తుందన్న హామీ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ హామీగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంతరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర్లకు ఉప్పల్ బగాయత్ లో ఇచ్చిన 3 ఎకరాల స్థలములో తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మగౌరవ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి కుమ్మర సామాజిక వర్గ సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి ఉత్పత్తి సాంస్కృతిక వికాసానికి
చేయూత నివ్వాలన్నారు. కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ పునరుద్ధరించాలి. కుమ్మర కులస్తులకు కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం జరిపిన సమగ్ర కుల సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో దాదాపు 6 లక్షల జనాభా ఉన్న కుమ్మర కుల వృత్తిదారుల ఆర్థిక వికాసానికి ఉపాధి కల్పన యువతకు పనిలేక పేదరికం నిరుద్యోగం అకలి చావుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం కుమ్మర్ల సమగ్రాభివృద్ధి కొరకు ప్రతి జిల్లా మండల కేంద్రాలలో కుమ్మర యువత కు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి .కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కుమ్మర్లను గ్రామ దేవాలయాల్లో పూజారులుగా నియమించి హిందూ సంస్కృతి ధర్మాన్ని రక్షించాలన్నారు. కుమ్మర వృత్తిదారులకు ఉచిత మట్టి సేకరణ ఉచిత కలప సేకరణ



కుమ్మర వృత్తి ఉత్పత్తులను విక్రయించు కోవడానికి మున్సిపల్ గ్రామపంచాయతిలో కాంప్లెక్సుల్లో స్థలము కేటాయింపు కొరకు జారీ చేసిన జి వోలను గ్రామ మండల జిల్లా స్థాయిలో అమలయ్యేట్లు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ ను పునరుద్ధరించి
ఫెడరేషన్ కు చైర్మెన్ పాలక వర్గాన్ని నియమించి 500 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి కుమ్మర వృత్తిదారులను ఆదుకోవాలన్నారు. 50 సం" రాల వయసు దాటిన కుమ్మర కుల వృత్తిదారుల పెన్షన్ పథకం ప్రమాద బీమా పథకాలు వర్తింప చేసి కుమ్మర. కుల. వృత్తిదారుల జీవన ప్రమాణాలు పెంచే చర్యలు చేపట్టి కుమ్మర్ల జీవితాలలో ఆర్థిక.వెలుగులు నింపాలని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంతరెడ్డి కి ఒక విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ అమరుల ఆకాంక్షల సాధనకై పోరు కొనసాగిద్దాం

**భానుపురి, జూన్ 01 (సూర్య సేన) :** దశాబ్దాల పాటు కొట్లాడి బలిదానాలతో త్యాగాలతో పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కొరకు అమరవీరుల ఆకాంక్షల సాధన కొరకు పోరాటాన్ని నిర్మిద్దామని తెలంగాణ ఉద్యమకారులు ప్రతిజ్ఞ పునారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక సద్దల్ చెరువు ట్యాంకు బండ్ వద్ద అమరవీరులకు స్మృతి దీపం పేరుతో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించిన అనంతరం పలువరు ఉద్యమకారులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ధర్మార్జున్ రమణాచారి డేవిడ్ కుమార్ మన్నూరు నాగన్న రేగట్ట లింగయ్య కరీం తశీద



నాగరాజు వెంకట్ యాదవ్ పుప్పాల వీరన్న కిరణ్, రాచూరి ప్రతాప్,షేక్ ఉమర్ బచ్చులకూరి గోపి జవ్వాధి సతీష్, యాకయ్య, సైదులు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు నా తెలంగాణ....

(జూన్ 2నతెలంగాణ12 వ
వార్షికోత్సవం సందర్భంగా)

నాడు ఎండిన చెరువులు
నేర్రెలు బారిన భూములు
బోరుబావుల వద్ద రైతుల
కన్నీటి గాథలు
ట్రాన్స్ఫార్మర్స్ దగ్గర
కాలిపోయిన మోటర్లు

కరెంటు లేకుండా
అంధకారమైన పల్లెలు
కూలీ దొరకక బొంబాయి
దుబాయ్ వలసలు
వలసల బాట పట్టిన
బతుకుల కోలాహలం

చేనేత కార్మికుల
ఆత్మహత్యలు
అణిచివేత నీడలో
అక్రోశించిన తెలంగాణ
నేడు కాళేశ్వరం జలాలతో
పసిడి పండే పంటలు
మిషన్ భగీరథతో
ఇంటింటికి సురక్షిత జలాలు
నిరంతరం విద్యుత్తుతో
వెలుగుతున్న గృహాలు

ప్రపంచ పెట్టుబడులను
ఆకర్షిస్తున్న హైదరాబాద్
ఐటీ హబ్ గ్లోబల్ మ్యాపులో
మెరిసే నగరాలు
నాడు పరాయిపాలనలో
నలిగిన ఆస్తిత్వం
భాషపై యాసపై సాగిన
హేళనల పర్వం

ఉద్యోగాలు లేక నిరాశలో
యువత ఉద్యోగాలకు
యువత చేసిన సుదీర్ఘ
పోరాటం
స్వీయ గుర్తింపు కోసం
సాగిన నిరంతర నిరీక్షణ
ధర్నాలు రాస్తారోఖోలతో
రోదించిన వీధులు
లాటి దెబ్బలకు బుల్లెట్లకు
నేలకొరిగిన ప్రాణాలు

నేడు బతుకమ్మ బోనాలతో
సగర్వ సంస్కృతి వైభవం
స్వరాష్ట్ర పాలనలో
వెలుగొందుతున్న ఆత్మగౌరవం

గురుకులాల విద్యతో
పేద బిడ్డలకు భవిష్యత్తు
అందుబాటులో
నాణ్యమైన విద్య

షీటీమ్స్ తో మహిళల రక్షణ
ఆరోగ్య లక్ష్మీ హరిత హారం
స్త్రీలకు ఆర్టీసీ ఫ్రీ బస్సు ప్రయాణం
రైతు భరోసాతో రైతన్నకు భద్రత

రామప్ప దేవాలయానికి
యునెస్కో గుర్తింపు
సాంస్కృతిక వైభవం

వెనుకబాటు తనం వీడి
ప్రగతి పథంలో పయనం
దేశానికే దిక్సూచిగా నిలిచిన
నవ తెలంగాణ




**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**రచయిత ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**కరీంనగర్9440245771**

# ఘనంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు





### రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ వేనారెడ్డి



**– ఆయన నివాసంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు...**

**సూర్యాపేట, జూన్ 01 (సూర్య సేన) :** జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆయన నివాసంలో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, పట్టణాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పటేల్ రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా పటేల్ రమేష్ రెడ్డి గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలు, పట్టణాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి తనపై చూపిన అభిమానానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో మరింత బాధ్యతాయుతంగా ప్రజాసేవలో కొనసాగుతానని పేర్కొన్నారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ రమేష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లానాయకత్వం

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో సోమవారం రమేష్ రెడ్డి నివాసంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ జర్నలిస్టులు షేక్ రషీద్, గుడిపూడి రామకృష్ణ, కందుకూరి యాదగిరి, షేక్ జహీర్, రామచంద్ర రాజు, దుస్సా చంద్రశేఖర్, దుర్గం బాలు, పోలోజు సందీప్, వెంకట్, మధు, శ్రీనివాస్



# రాబోయే రోజులలో హిందుత్వ ఎజెండాతో ముందుకు



**– భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కో–ఆపరేటివ్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి**


**రంగారెడ్డి, జూన్ 01 (సూర్యసేన) :** భారతీయ జనతా పార్టీ శ్రేణులతో చాయ్ పే చర్చలో భాగంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కో–ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి పాల్గొన్నారు. హిందుత్వ ఎజెండాతో ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు రాబోవు రోజులలో భారతీయ జనతా పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేసేప్రయత్నం చేయడానికి అందరూ కలిసికట్టుగా కృషిచేసి ముందుకు సాగాలనిపిలుపునిచ్చారు .అందరి కలయికతోనే భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుంది అన్నారు .కాంగ్రెస్ అవినీతిని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పైపోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడంలో ఒకటే అని అన్నారు. జెండా మారింది కానీ విధానాలు మారలేదు అన్నారు. భారతీయ జనతా పార్టీ నేత కొలను శంకర్ రెడ్డి కార్యక్రమంలో బిజెపి నాయకులు కే సోమేశ్వర్ ,గంగవరం సురేష్, సత్య ప్రకాష్ ,దామోదర్ రెడ్డి, జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ బాధ్యతలు చేపట్టిన కే. సతీష్‌కు



**హుజూర్నగర్ ప్రతినిధి, జూన్ 01 (సూర్య సేన) :** హుజూర్నగర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా కే. సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయనకు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. నూతన కమిషనర్‌ను పూలగుచ్ఛాలతో సత్కరించిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం కమిషనర్ కే. సతీష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు కృషి చేస్తానని, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్ల బృందం, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపిడీవో కార్యాలయంలో ఉద్యోగుల వివాదంపై విచారణ....



**– సిబ్బంది వాంగ్మూలాలు నమోదు చేసిన జిల్లా అధికారులు**

**గరిడేపల్లి ప్రతినిధి, జూన్ 01 (సూర్య సేన) :** గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఇటీవల ఇద్దరు ఉద్యోగుల మధ్య జరిగిన వివాద ఘటనపై జిల్లా అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు.

రెండు రోజుల క్రితం కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి మధ్య చోటుచేసుకున్న వివాదం, పరస్పర ఆరోపణలు, అలాగే సర్వీస్ బుక్‌లో వివరాల నమోదు అంశాలపై విచారణ నిర్వహించినట్లు సమాచారం. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, సంఘటన సమయంలో అక్కడ ఉన్న ఇతరులను ప్రశ్నించి వారి వాంగ్మూలాలను నమోదు చేశారు. విచారణ అనంతరం డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి మాట్లాడుతూ, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించామని తెలిపారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో గరిడేపల్లి ఎంపీడీవో సరోజ తదితరులు పాల్గొన్నారు.

# 60 గజాల ఇండ్ల స్థలాల వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలి....



**– రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

**– మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి, జూన్ 01 (సూర్య సేన) :** బడంగ్ పేట సర్కిల్ మీర్పేట రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 46 లో గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అయ్యాం లో సుమారు 100 మందికి దళిత కుటుంబాలకు చెందిన 60 గజాల ఇండ్ల స్థలాలలో మౌలిక వసతులు కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అట్టి స్థలానికి సంబంధించిన సమాచారాన్ని ఆర్డిఓ నుంచి తీసుకొని దళిత కుటుంబాలకు న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఆర్కాల భూపాల్ రెడ్డి, ధనలక్ష్మి, రాజకుమార్ స్థానిక నేతలు జీవన్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి...



**నల్గొండ, జూన్ 01 (సూర్య సేన) :** ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులతో అన్నారు. సోమవారం రాత్రి అయన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న పోలీస్ పరేడ్ మైదానంలో అదనపు ఎస్పీ రమేష్, జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. డయాస్, వేడుకలకు హాజరుకానున్న అతిథులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు , విద్యార్థులకు ఏర్పాటు చేసిన టెంట్లు, షామియాన, స్టాల్స్, గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరణ ఏర్పాట్లు, పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఆర్ఓ దశరథం, డీఈవో సుశింద్రరావు , డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, తహసిల్దార్ పరుశు రాం, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు

# జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్



**నల్గొండ టౌన్, జూన్ 01 (సూర్య సేన) :** వి. వినోద్ కుమార్ నల్లగొండ జిల్లా నూతన వ్యవసాయ శాఖ జిల్లా అధికారిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి, రైతులకు సమర్థవంతమైన సేవలను అందించడానికి మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టే వినూత్న వ్యవసాయ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లడానికి ఆయన కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రతిభ అవార్డుల్లో జిల్లా పోలీసులకు ఉత్తమ సేవా పతకం

సూర్యాపేట, జూన్ 01 (సూర్య సేన): జూన్ రెండవ తేదీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుల్లో జిల్లా పోలీసులకు ఉత్తమ సేవా పతకం, సేవ పతకాలు లభించాయి. జిల్లా అదనపు ఎస్పీ గ్రామ బాధ్యతలు నిర్వహిస్తున్న యు. రవీందర్ రెడ్డి కి రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పతకం లభించింది. సిసిఎస్ ఏఎస్ఐ వెంకన్న, డిసిఆర్బి కానిస్టేబుల్ శ్రీధర్, ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణయ్య, ఏఆర్ కానిస్టేబుల్ మధుమోహన్ లకు సేవా పథకాలు వచ్చాయి. ప్రతిభ అవార్డులు పొందిన సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అభినందించారు. ఉత్తమ సేవలకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవలు అందించాలని కోరారు.



అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి

# చదువు పట్ల యువత శ్రద్ధ చూపించాలి

కోదాడ టౌన్, జూన్ 01 (సూర్య సేన): నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో యూత్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జూన్ ఫస్ట్ తారీకు నూతనంగా స్కూలు కళాశాలలో చేరుతున్న విద్యార్థులకు సామాజిక విషయాలపై చదువు పట్ల శ్రద్ధ పై అవగాహన కలిగించుటకు కోదాడ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య సోమవారం సాయంత్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించిన ఆహ్వాన చేతి పత్రికలు రిలీజ్ చేశారు.. ఈ పత్రిక అందిన ప్రతి ఒక్కరు అటెండ్ అయ్యి సమాజంలో యువత చెడు ప్రబోలాలకు లోన్ కాకుండా చదువు పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రుల ఆశ నెరవేర్చాలని చేసే ప్రయత్నంలో ఈ యూత్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది కావున ప్రతి ఒక్కరూ హాజరై యువత పెడదారిన పడుతున్న దినాల్లో చదువు పట్ల శ్రద్ధ చూపించాటానికి ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ స్త్రీలు యవ్వనస్థులు పెద్దలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్గానిక్ పద్ధతిలో అవకాడోలు పండిస్తున్న సునీల్ శెట్టి!




బాలీవుడ్ సీనియర్ నటుడు సునీల్ శెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సేంద్రీయ బాట పట్టారు. తన ఫామ్‌హౌస్‌లో సేంద్రీయ వ్యవసాయం చేస్తూ ప్రకృతితో మమేకమవుతున్నారు. గురువారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫామ్‌లోని అవకాడో చెట్ల వీడియోను పంచుకున్నారు. “చెట్లపై పెరిగేదే అసలైన సంపద. ఇంట్లో పండించిన అవకాడోలు. గ్రీన్ థెరపీ. స్వచ్ఛమైన ఆనందం” అని ఆ వీడియోకు క్యాప్షన్ జోడించారు.గత కొంతకాలంగా తన ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలితో సునీల్ శెట్టి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల మనవరాలు ఎవారా పుట్టిన తర్వాత ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. సునీల్ కుమార్తె అతియా శెట్టి, భారత టెస్ట్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ దంపతులకు ఎవారా మొదటి సంతానం. ఇదిలా ఉండగా, ఇటీవల మాతృదినోత్సవం సందర్భంగా సునీల్ శెట్టి కుమారుడు, నటుడు అహాన్ శెట్టి తన తల్లి మానా శెట్టి గురించి రాసిన ఓ ఎమోషనల్ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంది. “నాకు అత్యంత బలం, సురక్షితమైన ప్రదేశం నువ్వే. నా నుంచి ఏమీ ఆశించకుండా నన్ను ప్రేమించే ఏకైక వ్యక్తివి అమ్మ. హ్యాపీ మదర్స్ డే” అంటూ అహాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. ఎంత పెద్దవాడినైనా తనకు ఎప్పుడూ తల్లి అవసరం ఉంటుందని అహాన్ భావోద్వేగంగా పేర్కొన్నాడు. ఈ పోస్ట్‌కు సునీల్ శెట్టి రెడ్ హార్ట్, దిష్టి చుక్క ఎమోజీలతో స్పందించగా, ఆయన కుమార్తె అతియా శెట్టి కూడా రెడ్ హార్ట్ ఎమోజీని కామెంట్ సెక్షన్‌లో పోస్ట్ చేసింది.

# దృశ్యం 3 తెలుగు హక్కులపై కోర్టుకెక్కిన శ్రీప్రియ!




‘దృశ్యం’ సినిమాలో కథానాయకుడు మోహన్ లాల్ కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చాయో... నిజజీవితంలో ఆయన సినిమా మేకర్స్ కూ అనే కష్టాలు ఎదురవుతున్నాయి. ‘దృశ్యం’ సక్సెస్ అయిన తర్వాత దానికి సీక్వెల్ తీసినప్పుడూ రకరకాల ఇబ్బందులను మేకర్స్ ఫేస్ చేశారు. అలానే ఇప్పుడు ‘దృశ్యం 3’ తెరకెక్కించినప్పుడూ హర్డిల్స్ వారికి తప్పడం లేదు. ఈ సినిమాను మలయాళంతో పాటు తెలుగులోనూ డబ్బింగ్ చేసి మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే... ఈ విడుదలకు ముందు కొన్ని నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. దృశ్యం, దృశ్యం 2 చిత్రాలను తెలుగులో రాజ్ కుమార్ థియేటర్స్ ప్రై.లి. సంస్థ విడుదల చేసింది. ఈ సినిమా మొదటి భాగాన్ని తెలుగులో నటి శ్రీపియ తన దర్శకత్వంలో రీమేక్ చేసింది. అయితే రెండో భాగానికి వచ్చే సరికీ మాతృకను డైరెక్ట్ చేసిన జీతూ జోసెఫ్ తెలుగు రీమేక్ నూ డైరెక్ట్ చేశాడు. అప్పుడు ఈ రెండు సంస్థలకు పెద్ద ఇబ్బందులు ఎదురు కాలేదు. కానీ ఇప్పుడు వెంకటేశ్ (ఎవఅన్ఝ్‌వంప్త్ర) డేట్స్ ఖాళీ లేని కారణంగా ‘దృశ్యం 3’ సినిమాను ఆయన ఇప్పట్లో చేయలేని పరిస్థితి వచ్చింది. దాంతో మేకర్స్ మలయాళ చిత్రం ‘దృశ్యం 3’నే తెలుగులో డబ్ చేయాలని అనుకు న్నారు. ఈ మూవీ ఫ్రాంచైజ్ హక్కుల విషయంలో సినిమా విడుదలకు ఒక రోజు ముందు రాజ్ కుమార్ థియేటర్స్ ప్రై.లి. మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. ‘దృశ్యం 3’ చిత్రానికి సంబంధించిన ప్రత్యేక తెలుగు హక్కుల సంపూర్ణ యజమానిగా ఉన్న రాజ్‌కుమార్ థియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీప్రియా సేతుపతి, రాజ్‌కుమార్ సేతుపతి ఆధ్వర్యంలో, తమ మేధో సంపత్తి హక్కులను రక్షించుకునేం దుకు న్యాయపరమైన చర్యలు ప్రారంభించింది. మోహన్‌లాల్, మీనా తదితరులు నటిస్తున్న, జీతూ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మలయాళచిత్రం ‘దృశ్యం 3’ తెలుగు రీమేక్ హక్కులపై తమకే ప్రత్యేక యాజమాన్యం ఉందని పేర్కొంటూ మద్రాస్ హైకోర్టులో కేసు వేసింది. ఈ కేసులో ఆశీర్వాద్ సినిమాస్‌కు చెందిన ఎం.జే. ఆంటోనీ, దర్శకుడు జీతూ జోసెఫ్, పానోరమా స్టూడియోస్, పెన్ స్టూడియోస్‌తో పాటు వారి ప్రతినిధులు, ఉద్యోగులు, హక్కుదారులు, లైసెన్సుదారులు ఎవరైనా ప్రపంచవ్యాప్తంగా ‘దృశ్యం 3’ను తెలుగులో రీమేక్ చేయడం, నిర్మించడం లేదా వాణిజ్యపరంగా వినియోగించడం ద్వారా రాజ్‌కుమార్ థియేటర్స్‌కు ఉన్న ప్రత్యేక కాపీరైట్ హక్కులను ఉల్లంఘించకుండా శాశ్వత నిషేధాజ్ఞ జారీ చేయాలని కోరింది. వాదిపక్షం తరఫున సీనియర్ న్యాయవాది కె. రవి వాదనలు వినిపించారు. వాదనలు విన్న మద్రాస్ హైకోర్టు ప్రతివాదులందరికీ అధికారిక నోటీసులు జారీ చేసి, మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజ్‌కుమార్ థియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రకారం, ఈ కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, ‘దృశ్యం 3’ తెలుగు రీమేక్ లేదాతెలుగు వినియోగ హక్కులకు సంబంధించి ఎవరైనా వ్యక్తి, సంస్థ, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, ఓటీటీ ప్లాట్‌ఫామ్, ఫైనాన్షియర్ లేదామూడో పక్షం ఏదైనా ఒప్పందం,లైసెన్సింగ్ లేదా వాణిజ్య అవగా హనకు వస్తే, అది పూర్తిగా వారి స్వంత బాధ్యతపై జరుగుతుందని, ఈ కేసు తుది తీర్పుకు లోబడి ఉంటుందని పేర్కొంది. కోర్టు పేర్కొన్న అంశాలకు కట్టుబడే ఇప్పుడీ సినిమాను గురువారం తెలుగులోనూ విడుదల చేశారు. రాబోయే రోజుల్లో కోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో చూడాలి. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కారణంగా తెలుగు వర్షన్ విడుదల అవుతుందో లేదో అనే సందేహాలకు తెరదించుతూ, గురువారం దీనిని థియేటర్లలో ప్రదర్శించడంతో మోహన్ లాల్ అభిమానులు, ‘దృశ్యం’ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

# సత్యదేవ్ కొత్త సినిమా.. ‘సమవర్తి’ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి ‘సమవర్తి’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ‘ఆరంభం’ ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది.రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.


# మూడు సినిమాల నుంచి ఒక్కసారిగా తప్పించారు..



టెలివిజన్ యాంకర్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ నటిగా కొనసాగుతున్నారు. యాంకర్‌గా వచ్చిన గుర్తింపును నటిగా విజయవంతంగా మలుచుకున్న అనసూయ, ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న ఒక బాధాకర సంఘటనను తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కెరీర్ ప్రారంభంలో క్షణం, సోగ్గాడే చిన్ని నాయన వంటి చిత్రాల్లో అవకాశాలు రావడంతో నటిగా మంచి గుర్తింపు లభించిందని తెలిపారు. అయితే ఆమె కెరీర్‌లో నిజమైన మలుపు మాత్రం రంగస్థలం సినిమా ద్వారా వచ్చిందని చెప్పాలి. ఈ చిత్రంలో ఆమె పోషించిన ‘రంగమ్మత్త’ పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. సినిమా ఘన విజయం సాధించడంతో అనసూయకు నటిగా డిమాండ్ మరింత పెరిగింది. అయితే విజయాలతో పాటు వివాదాలు, సోషల్ మీడియా ట్రోలింగ్ కూడా తన జీవితంలో భాగమయ్యాయని అనసూయ తెలిపారు. తనపై జరిగే విమర్శలకు, ట్రోల్స్‌కు అవసరమైనప్పుడు గట్టిగానే సమాధానం ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కెరీర్‌లో జరిగిన ఒక బాధాకరమైన సంఘటనను గుర్తు చేసుకున్నారు. “ఒక సమయంలో మూడు క్రేజీ సినిమాల కోసం నన్ను ముందుగా ఎంపిక చేశారు. కానీ తర్వాత ఎలాంటి కారణం చెప్పకుండా ఆ ప్రాజెక్టుల నుంచి నన్ను తొలగించారు. ఎందుకు తీసేశారు? ఏం జరిగింది? అన్న విషయంపై కనీస వివరణ కూడా ఇవ్వలేదు” అని అన్నారు. ఆ సంఘటన తనను తీవ్రంగా బాధించిందని అనసూయ వెల్లడించారు. “ఆ రోజు రాత్రి చాలా బాధేసింది. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో భర్త దగ్గర కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చేశాను. ఆ బాధను జీర్ణించుకోలేకపోయాను” అని చెప్పారు. అలాగే తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలపై కూడా సోషల్ మీడియాలో అనవసర చర్చలు జరిగాయని ఆమె తెలిపారు. నేను అప్పుడప్పుడు డ్రింక్ చేస్తాను. కానీ పరిమితంగానే తీసుకుంటాను. ఆ విషయాన్ని కూడా కొందరు వివాదంగా మార్చి సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు అని పేర్కొన్నారు. అయితే ట్రోలింగ్ గురించి పెద్దగా పట్టించుకోనని, కాలక్రమంలో అలాంటి విషయాలను ఎదుర్కోవడం నేర్చుకున్నానని అనసూయ స్పష్టం చేశారు. “ఎవరు ఏమనుకున్నా, ఎన్ని ట్రోల్స్ చేసినా చివరికి నేను నా పనిని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాను” అని ధైర్యంగా చెప్పారు.

# ‘పెద్ది’ ఐటెం సాంగ్ వెనుక 50 రోజుల కష్టం ఉంది






గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సన కలయికలో రాబోతున్న ‘పెద్ది’ చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. జూన్ 4న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న తరుణంలో, చిత్రబృందం ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా విడుదలైన ఈ సినిమాలోని ప్రత్యేక గీతం ‘హెల్లల్లల్లో’ ప్రోమో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ‘చీర.. చొక్కా.. చిక్కెడిపోవాలంటూ..’ సాగే ఈ మాస్ లిరిక్స్ ముఖ్యంగా యువతను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.అయితే ఈ పాట వెనుక ఉన్న ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా మీడియాతో పంచుకున్నాడు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో తాను ఇప్పటివరకు సుమారు 30 పాటలు రాశానని, అయితే ఈ ఐటెం సాంగ్ కోసం చేసిన ప్రయోగం పూర్తిగా భిన్నమైనదని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా వచ్చే ఐటెం సాంగ్స్ తరహాలో కాకుండా, రెహమాన్ అద్భుతమైన కొత్త బాణీని అందించారని, ఆ ట్యూన్ వినడానికే తమకు ఐదు రోజులు పట్టిందని గుర్తుచేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకునే శైలిలో సాగే ఈ వినూత్నమైన పాటను పూర్తి చేయడానికి తనకు ఏకంగా 50 రోజుల సమయం పట్టిందని అనంత శ్రీరామ్ వివరించారు. ఇదే సినిమాలో ఇప్పటికే ఆకట్టుకున్న ‘రైరా రారా’ పాట గురించి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి గారి నుంచి వచ్చిన ప్రశంసను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ పాట విన్న వెంటనే చిరంజీవి గారు స్వయంగా ఫోన్ చేసి, తన జీవిత తత్వాన్ని, ఆలోచనలను ఇప్పటి కాలానికి తగ్గట్టుగా అద్భుతంగా ఆవిష్కరించావంటూ కొనియాడారని, అది తన కెరీర్‌లోనే మర్చిపోలేని గొప్ప గౌరవమని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ స్పెషల్ ఐటెం సాంగ్‌ను మే 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.




E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com

www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com